17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
సోమవారం 26 ఫిబ్రవరి 2024
పేజీలు : 8


# బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించాలి




**- యరుకల దుర్గరాజు గౌడ్**

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 25) : బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కొర్రెముల మాజీ వార్డు సభ్యులు యరుకల దుర్గరాజు గౌడ్ అన్నారు. మిగతా 2లో

# 27న జరిగే సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

- చేవెళ్లలో రూ.500 గ్యాస్, 200యూనిట్ కరెంట్ పథకాలు ప్రారంభం
- హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 25) : ఈనెల 27న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు గ్యారంటి పథకాలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ చేతుల మీదుగా ప్రారంభించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఐటీశాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఈనెల 27న సెంటిమెంట్ చేవెళ్లలో ప్రియాంకగాంధీ చేతుల మీదుగా సీఎం రేవంత్‌రెడ్డి మరో 2గ్యారంటిలను రూ.500లకే గ్యాస్ సీలిండర్, 200యూనిట్ల ఉచిత విద్యుత్(గృహజ్యోతి) పథకాలను ప్రారంభించనున్నారు. ఆదివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన సన్నాహాక సమావేశం డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి అధ్యక్షతనలో నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 7అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కాంగ్రెస్ ముఖ్యనేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక క్రమశిక్షణ లోపించిందని, కాళేశ్వరంతో రాష్ట్ర ఖజాన పూర్తిగా ఖాళీ అయ్యిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఆర్థిక క్రమశిక్షణ తీసుకువచ్చిందని తద్వారా ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్నామన్నారు. మార్చి మాసం నుంచి 200యూనిట్ల లోపు విద్యుత్ వాడుతున్న వారు బిల్లులు కట్టవాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్‌కు వేలెత్తి చూపే అవకాశం ఇవ్వకూడదన్నారు. మరో 2గ్యారంటిలను ప్రారంభించడానికి ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ విచ్చేయుచున్నారని, సీఎం రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్రమంత్రి వర్గం, 119నియోజకవర్గాల ఎమ్మెల్యేలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఆ రోజున జనం అధిక సంఖ్యలో తరలివచ్చేలా చర్యలు చేపట్టాలని, చేవెళ్ల పట్టణమంతా జనంతో కిటకిటాలాడాలని పిలుపునిచ్చారు.

మరో 27ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారం : వేం నరేందర్‌రెడ్డి....

మరో 27ఏళ్లు కాంగ్రెస్‌దే అధికారమని, అలసత్వం వదిలి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి అన్నారు. మిగతా 2లో

# బిఆర్ఎస్‌కి భారీ షాక్

- 27తారీకున ప్రియాంక గాంధీ బహిరంగ సభలో చేరిక
- రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ అనిత రెడ్డిపార్టికి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పదవికి రాజీనామా



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 25): ప్రజా సంక్షేమం కోసం మా ప్రాంత ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితి పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, జిల్లా చైర్పర్సన్ అనిత హరి నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితికి రాజీనామ చేస్తున్నానని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీని వీడి రాజీనామా చేస్తూ... 27తారీఖున ప్రియంక గాంధీ చేవెళ్ల బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరుగుతుందని తెలిపారు. మిగతా 2లో

# అభివృద్ధికి నోచుకోని జల్‌పల్లి

- పేదలకు రక్షణగా కాంగ్రెస్ ప్రభుత్వం
- జల్ పల్లి చెరువు కబ్జాపై ఆర
- ప్రభుత్వ భూములను కాపాడుతాం
- కబ్జాలు చేసిన, చేస్తున్న వారిపై చర్యలు చేపడుతాం కెఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి25):జల్ పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నోచుకోలేదు, పట్టణంలో ఉంది కానీ,ఊరి కంటే అద్వానంగా జల్ పల్లి ప్రాంతం ఉందని అన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.ఆదివారం ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి జల్ పల్లి మున్సిపాలిటీ చెరువు కట్టకింద సర్వేనెంబర్ 223 లో గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు.ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ.జల్ పల్లి ప్రాంతంలో ఇండ్లు లేని వాళ్ళు చాలామంది ఉన్నారు. మిగతా 2లో

# 27న జరిగే సభను విజయవంతం చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీకి అచ్చి వచ్చిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ వలే ఇంట్లో కూర్చోని పాలన చేయబోమని తెలిపారు.

అతిత్వరలో రీజనల్ రింగ్ రోడ్డు : ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి...

అతి త్వరలో చేవెళ్ల ప్రాంతంలో రీజనల్‌రింగ్ రోడ్డు పనులు ప్రారంభం కానున్నాయని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి అన్నారు. అదేవిధంగా ఒకటి రెండు నెలల్లో హైదరాబాద్, బీజాపూర్ అప్పా జంక్షన్ నుండి మన్నేగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఇందిరమ్మ కమిటీల ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రతి నియోజకవర్గానికి అభివృద్ది నిమిత్తం రూ.20కోట్లు చేవెళ్ల పార్లమెంట్‌లోని 7నియోజకవర్గాలకు 140కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పనులు ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

6గ్యారంటీలను అమలు చేసి తీరుతాం : ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీలను ఎట్టి పరిస్థితులో అమలు చేసి తీరుతామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్‌రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలుగా కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలుమోసి త్యాగాలు చేయడం ద్వారా పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. బీఆర్ఎస్‌లో అవమానాలు పడ్డా : జడ్పీచైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డి....

బీఆర్ఎస్‌లో ఎన్నో అవమానాలు పడ్డామని వికారాబాద్ జిల్లా జడ్పీచైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి తెలిపారు. ఏనాడు ప్రజాప్రతినిధులకు, ప్రజలకు గానీ నాటి ప్రభుత్వ అధినేత అందుబాటులో లేరని ఆరోపించారు. గత ప్రభుత్వ హయంలో అభివృద్ది జరగలేదని తెలిపారు. రానున్న ఎన్నికల్లో అభ్యర్థి విషయంలో అధిష్టానం నిర్ణయం ఫైనల్ అని, పార్టీ కోసం పనిచేద్దామని, కార్యకర్తలు దైర్యంగా ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ భీంభరత్, నరేందర్(రాజేంద్రనగర్), జగదీశ్వర్‌రెడ్డి(శేరిలింగంపల్లి), సత్యం, కిషన్‌నాయక్(వికారాబాద్), టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోష్న, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు చింపుల సత్యనారాయణ, జడ్పీటీసీలు జంగారెడ్డి, దారాసింగ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, నియోజకవర్గం నాయకులు వసంతం, షాబాద్ దర్శన్, పీఏసీఎస్ చైర్మెన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ఇజాజ్ తదితరులు ఉన్నారు.

## బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించాలి

**మొదటిపేజీ తరువాయి...** ఘట్‌కేసర్ పట్టణం యంనంపేట్ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి గౌడ సంఘం ఆధ్వర్యంలో నిత్య శక్తి పూలమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం దుర్గరాజు గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యవాదులపై దాడులు జరిపి ఎదురు లేని శక్తిగా ఎదిగి గోల్కోండ కోటకు రాజైన తోలి బహుజనుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని చెప్పారు. పోరాటంలో తిరుగులేని శక్తిగా ఎదిగి ప్రతి ఒక్కరిలో చైతన్య స్ఫూర్తి నింపి ఉద్యమాలకు సిద్ధం చేసి ఛత్రపతి శివాజీకే ఆదర్శ ప్రాయుడిగా నిలిచిన మహా నాయకుడు పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అగ్రవర్ణాలకు గులాంగిరి చేయకుండా దళిత బహుజనులు రాజ్యాధికారం వైపు ప్రయానించాలని చెప్పారు. పాపన్న గౌడ్ స్మరించుకునే విధంగా గౌడ సంఘం నిత్య పూలమాల కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని, ఆయన చరిత్రను ప్రజలోకి తీసుకవెళ్ళే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు సారా శ్రీనివాస్ గౌడ్, వేముల సంజీవ గౌడ్, కిషోర్ గౌడ్, చిన్న శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్ గౌడ్, నమ్మియార్ గౌడ్, వెంకన్న గౌడ్, వంశి గౌడ్, ప్రశాంత్ గౌడ్, సోమేశ్ గౌడ్, బద్రి గౌడ్, శేఖర్ గౌడ్, సంతోష్ గౌడ్, సురేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పిఏసిఎస్ చైర్మన్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25): పోల్కంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చినగంటి రాజశేఖర్ రెడ్డి తో పాటు మరో వంద మంది ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని అన్నారు. పిఏసిఎస్ డైరెక్టర్లు రాములు,మల్లేష్ , వంద మంది బీఆర్ఎస్ కార్యకర్తలు చేరారు.

## అభివృద్ధికి నోచుకోని జల్‌పల్లి

**మొదటిపేజీ తరువాయి...** పేద ప్రజలు వివిధ రాష్ట్రాల నలుమూలల నుంచి వచ్చి ఇక్కడ జీవిస్తున్నారు.వాళ్లను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ తరపున ఆలోచిస్తున్నామని,ప్రతి వ్యక్తికి ఇల్లు ఉండాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిపోతున్నాయి,వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మా కాంగ్రెస్ ప్రభుత్వందే అని అన్నారు. ప్రస్తుతం ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ పెద్ద చెరువు కట్టకింద 223 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమి ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ కు సంబంధించిన భూమి ఎంత, ప్రభుత్వ భూమి ఎంత, ఎవరు కబ్జా చేస్తున్నారు, ఎవరు చేశారో వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించేలా కృషి చేస్తామని అన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి నివసిస్తున్నా వాళ్లకు ఇంటి స్థలము ఇల్లు కట్టుకునేందుకు తగిన డబ్బు కాంగ్రెస్ ప్రభుత్వం తరపున అందేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఇక్కడున్న ప్రభుత్వ భూములను సర్వే చేసి లేఅవుట్ చేయిస్తాం. లేఅవుట్ చేసిన తర్వాత ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన మీటింగ్ పెట్టి అప్లికేషన్ కలెక్ట్ చేసామో,దాంట్లో ఇల్లు లేని పేదలను గుర్తించి ఇండ్లు కట్టించే విధంగా ప్రయత్నం చేస్తామని అన్నారు. అదేవిధంగా చెరువులను రక్షించాల్సిన బాధ్యత కూడా అవసరం ఉందన్నారు. కొంతమంది ప్రజలకు తెలియని విషయం ఏమిటంటే ఇంట్లో బోర్లు ఉండి,బోర్లలో నీళ్లు రావడానికి చెరువులే ముఖ్య కారణమని సూచించారు. ఒకవేళ చెరువులు లేకపోతే, లేకుండా చేస్తే ఈ ప్రాంతం ఒక ఎడారిలా మారిపోయే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెరువుల సంరక్షణకు ఆదేశాలు జారీ చేశారు.చెరువుల చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు కనెక్ట్ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా మనకు రాబోయే రోజులలో చెరువుల మీదే ఆధారపడి ఉంటుందని గ్రహించాలని ప్రజలకు తెలిపారు. అదేవిధంగా పోలీసు,రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ముగ్గురుని ఒక టాస్క్ ఫోర్స్ గా తయారు చేస్తాం,చెరువులను రక్షించే విధంగా చర్యలు చేపడతామన్నారు. చెరువులను కాపాడి,ప్రభుత్వ భూములలో పేదలకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, తయ్యబ్ ధాయాని,నవీన్ గౌడ్, మన్న రవికుమార్,అబ్దుల్ భారీ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి బట్టి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25 ) తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, ఆమనగల్లు మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు మర్యాదపూర్వ కలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ టికెట్ ను మాజీ ఎంపీ డాక్టర్ మల్లు రవి కి ఇచ్చే విధంగా అధిష్టానానికి తెలపాలని వారు సూచనప్రాయంగా అడిగినట్లు తెలిపారు.

# బిఆర్ఎస్‌కి భారీ షాక్

**మొదటిపేజీ తరువాయి...** అనంతరం ఆయన మాట్లాడుతూ... 1983 సంవత్సరంలో రాజకీయ ప్రవేశం అయినాను స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపు మేరకు ప్రజా జీవితంలోకి వచ్చిన తాను ప్రజా సంక్షేమం కోసం మా ప్రాంత ప్రజలకు సేవ చెయ్యాలని రాజకీయంలో అడుగుపెట్టి ప్రజా జీవితం లోకి వచ్చారని హైదరాబాద్ మేయర్ గా సేవలు అందించాన్ని తీగల కృష్ణారెడ్డి అన్నారు. తెలంగాణకి నా ప్రాంత ప్రజల కు సేవ చేయాలనికె సి ఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సమితిలోకి వచ్చాను. గత 40 సంవత్సరాలుగా ప్రజల తో మమేకమవుతు వాళ్ల కష్ట సుఖాలలో పాలుపంచు కుంటూ గౌరవం తో పార్టీ లో ఉంటూ పార్టీ అప్పగించిన ప్రతి పనిని తూచా తప్పకుండా పాటిస్తూ ఇప్పటివరకు వచ్చానన్నారు. అయితే గత కొంతకాలంగా పార్టీ కార్య కర్తలను అవమానిస్తూ విస్మరిస్తూ రావటం తనను కలవరానికి గురి చేసిందని మాజీ శాసన సభ్యులు తీగల కృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తూ తన పదవి కి రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు తన రాజీనామాను పంపారన్నారు. ప్రజా తెలంగాణలో ప్రజాస్వామిక పాలన అందించే ఉద్దేశంతో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చైర్పర్సన్ అనిత రెడ్డి మాట్లాడుతూ.... నిధులు నియామకాలు గ్రామ క్షేత్రంలో అందకపోవడానికి కారణమన్నారు. గ్రామాలలో కాలనీలలో కార్యకర్తలు ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్న ప్రజా జీవితంలో ఉండి ఏసమస్యలు తీర్చలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆసుపత్రిలో సరైన వసతులు లేక అక్కడ ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులు తీర్చలేక వారి జీవితాన్ని సాగించారు. స్థానిక సమస్యల బలోపేతనానికి భారత రాష్ట్ర సమితి విఫలమైందని అన్నారు.ఇప్పుడున్న ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల పట్ల స్థానిక క్షేత్రస్థాయిలో నిధులు నియామకాలు అందజేస్తామని తెలపడంతో బి ఆర్ ఎస్ పార్టీని విడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పల్లె పాండు గౌడు, ఆకుల అరవింద్, చప్పిడి సంతోష్ రెడ్డి, నాగేందర్ గౌడ్, జిల్లెల అరుణ ప్రభాకర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ మండల కార్యకర్తలు, అభిమానులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కుంచం కుమార్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 25) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచం శివకుమార్‌గుప్త ఆయన అనుచరులతో కలిసి ఆ పార్టీకి రాజీనామా చేసి ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటి పథకాలతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందనేనమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కుంచం శివకుమార్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, తెలంగాణ పంచాయతీ చాంబర్ అధ్యక్షులు చింపుల సత్యానారాయణరెడ్డి, నాయకులు రఘువీర్‌రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న గద్దకు స్నానం చేయించిన జంతు ప్రేమికుడు త్రిమూర్తి పిళ్లైయ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ గద్ద ఆకస్మాత్తుగా పైనుంచి నేలమీద పడడంతో గత కొన్ని రోజులుగా నడవలేని పరిస్థితి ఉంది. స్వల్ప గాయంతో బాధపడుతున్న గద్దను నాంపల్లి ఏరియా ఆసుపత్రి వెనుకవైపునగల జంతు ప్రేమికుడు,సంఘ సేవకుడు త్రిమూర్తి పిళ్ళైయ్, ఆ గద్దను ఆక్కున చేర్చుకుని,ప్రతి నిత్యం గద్దకు కావల్సిన అహారాన్ని,తాగునీళ్ళను అందిస్తు న్నారు. ఆదివారం గద్దకు ప్రత్యేకంగా స్నానం చేయించారు. అనంతరం త్రిమూర్తి పిళ్లైయ్ మాట్లాడుతూ తనకు జంతువులు,పక్షులు అంటే ఎంతో ఇష్టమని, అందుకే ఏలాంటి పక్షులకు ఆపద వస్తే తాను ముందుగా స్పందిస్తానని ఆయన చెప్పారు.

# గిరిజన లంబాడాల అభివృద్ధికి సేవాలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారు

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25 )సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ గిరిజన లంబాడాల అభివృాఎద్ధికి ఎంతగానో కృాఎషి చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం అమనగల్లు పట్టణంలోని సేవాలాల్ మహరాజ్ గుట్ట వద్ద జరిగిన సేవాలాల్ 285వ. జయంతి ఉత్సావాల్లో పాల్గొని గిరిజన ప్రజలందరికీ సేవాలాల్ మహరాజ్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ గిరిజనుల అభివృాఎద్ధి కోసం సేవాలాల్ ఎంతో కృాఎషి చేశారన్నారు. గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. సమాజంలో ఒక ఆధ్యాత్మిక వేత్తగా, సాంఘిక దూరచరాలు రూపుమాపేందుకు ఆయన ఎంతో కృాఎషి చేశారన్నారు. బ్రిటిష్ పరిపాలనపై పోరాటం చేస్తూ దేశ స్వాతంత్ర్యానికి తన వంతు పాత్ర పోషించారన్నారు. గిరిజన జాతీకి మార్గదర్శిగా జాతీ కోసం సేవ చేసిన గొప్పవ్యక్తి అన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. అనంతరం గిరిజనులు భారీ ఎత్తున హైదరాబాద్ – శ్రీశైలం ప్రధాన రహదారి గుండా ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన అభివృాఎద్ధికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన నేతలు, నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్

## మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహన కార్యదర్శి కేటీఆర్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25 )గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ అని మాజీ మంత్రి బిఆర్ఎస్ కార్యనిర్వాహణ కార్యదర్శి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణం గుండా అచ్చంపేటకు వెళుతున్న ఆయన మార్గమధ్యలో ఉన్న సేవాలాల్ గుట్ట వద్ద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం సేవాలాల్ విగ్రహానికి కేటీఆర్ .అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.ల తో కలిసిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లంబాడాల హక్కుల సమస్యల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు. అనంతరం అచ్చంపేట లో జరిగే పార్లమెంట్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల, విస్తృాఎత స్థాయి సమావేశానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, బి ఆర్ఎస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తల అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జన్మదిన ఉత్సాహాలు

## మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 25): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ లో ఏర్పాటు చేసిన శ్రీశ్రీసంత సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సంబరాలలో రాష్ట్ర మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. మహేశ్వర నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ లో బంజారా శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జన్మదిన ఉత్సాహాల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ కార్యక్రమంలో గిరిజన సోదర సోదరీమణులందరికీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆక్షన్ సభ్యులు, బంజారా సోదరి సోదరీమణులు కాలనీవాసులు మహిళలు అభిమానులు యువకులు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 15 వ వార్డులో బోరు వేయించిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కార్పోరేషన్‌పరిధిలోని 15 వ వార్డు హైదర్‌షాకోట్ పాత గ్రామం ప్రాథమిక పాఠశాలలో ప్రజల నీటి అవసరాలను తీర్చడానికి డిప్యూటీ మేయర్ బోర్ వేయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందన్నారు. ప్రజల నీటి అవసరాలను దృష్టిలో బోరు వేయించినట్లు తెలిపారు. రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కుంగ్‌ఫూ తప్పనిసరి : వైస్‌ఎంపిపి రాజేష్‌పటేల్



కొందుర్గు, మేజర్ న్యూస్ ( పిబ్రవరి 25 ) : కొందుర్గు మండల కేంద్రంలో జిఎమ్ పటేల్ గార్డెన్‌లో న్యూ మాంక్స్ కుంగ్‌ఫూడిస్ట్రిక్ట్ లెవల్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ఎంపిపి రాజేష్ పటేల్ మాట్లాడుతూ... విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరు ఆత్మరక్షణ కోసం కుంగ్‌ఫూ తప్పనిసరి నేర్చుకోవాలని సూచించారు. కుంగ్‌ఫూ దేహదారుడ్యానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. కరాటే ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. చదవుతో పాటు కరాటే ఎంతో అవసరమని పేర్కొన్నారు. కరాటే పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రమేష్, జగద్వీర్‌గౌడ్,తదితరులు పాల్గోన్నారు.

# వైభవంగా ఎడ్ల పందాలు



కందుకూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25): పరిధిలోని పులిమామిడి చీకటి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఎడ్ల పోటీలు వైభవంగా నిర్వహించారు. విజేతలకు ప్రథమ బహుమతిగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మొదటి బహుమతి గా 35 వేలు, రెండవ బహుమతి గా 25 వేల రూపాయలు, మూడవ బహుమతి గా 15 వేల రూపాయలు అందించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిపిఆర్ కన్వెన్షన్ హాల్లో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ 285 వ జయంతి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 25): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని గుర్రం గూడ లో జి పి ఆర్ కన్వెన్షన్ హాల్లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి హాజరై ఆమె ప్రసంగించారు... బంజారా సోదరి సోదరీమణులకు శ్రీశ్రీసంత సేవాలాల్ మహారాజు కృప కటాక్షం ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.జయంతి సందర్భంగా గిరిజన సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బాలు నాయక్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు కాలనీవాసులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దక్ష 3.0 టెక్నో ఫెస్ట్

## విద్యార్థుల అనుభవ జ్ఞానాన్ని పొందేందుకు సహాయపడుతుంది




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 25):అనురాగ్ యూనివర్శిటీ దక్ష 3.0 యొక్క చెల్లుబాటయ్యే ఫంక్షన్‌ను నిర్వహించింది, ఇది 23 మరియు 24 ఫిబ్రవరి రెండు రోజుల పాటు జరిగిన టెక్నో-కల్చరల్ ఈవెంట్. ఈ సమావేశానికి 175 కళాశాలల నుండి దాదాపు 5000 మంది విద్యార్థులు హాజరయ్యారు. చెల్లుబాటయ్యే కార్యక్రమం ఘనం గా జరిగింది. గౌరవ అతిథి శ్రీ హను యెడ్లూరి, ఫిన్‌టెక్, ప్రాప్‌టెక్, ఎడ్యుటెక్, అగ్రిటెక్ మరియు హెల్త్‌టెక్‌లో డొమైన్ నిపుణు డు మరియు ముఖ్య అతిథి శ్రీ మణికాంత్, సీనియర్ విశ్లేషకుడు, మైక్రోసాఫ్ట్, డా.జి.విష్ణు మూర్తి, డీన్, సిఎస్ఇ, డా.మహీపతి, డైరెక్టర్ శ్రీనివాస్ మరియు దక్ష 3.0 కన్వీనర్ శ్రీ పి .రాజశేఖర్, దక్ష 3.0కి శ్రీ బి. రవీందర్ రెడ్డి మరియు శ్రీ స్వప్న గౌడ్ కో-కన్వీనర్లుగౌరవ అతిథి మిస్టర్ హను యెడ్లూరి, ఫిన్‌టెక్‌లోని డొమైన్ నిపుణుడు, ఈ టెక్నో ఫెస్ట్ విద్యార్థులు అనుభవ జ్ఞానాన్ని పొందేందుకు సహాయపడుతుందని అన్నారు.ప్రపంచమంతా మీ చేతుల్లో ఉంది, కాబట్టి జీవితాన్ని అన్వేషించండి” అని ఆయన అన్నారు. జీవితం ఎప్పుడూ వైఫల్యాలతోనే వస్తుందని ఆయన నొక్కి చెప్పారు. విజయం, మీరు విఫలం కావచ్చు కానీ చివరకు మీరు విజయం సాధిస్తారు.ముఖ్య అతిథి శ్రీ మణికాంత్, మైక్రోసాఫ్ట్ విద్యార్థులకు ఆవిష్కరణలు అన్నింటికీ మూలమని వివరించారు, ఈ టెక్నో ఫెస్ట్‌లు విద్యార్థులకు కొత్త ఆలోచనలను నేర్చుకునేందుకు మరియు అన్వేషించడానికి అవకాశాన్ని ఇస్తాయి. ఈ వినూత్న స్టాల్స్ మరియు ఆటల ద్వారా నేర్చుకోవడం సరదాగా ఉంటుందని ఆయన అన్నారు. దక్ష 3.0. అతను విద్యార్థులకు ప్రతి ఒక్కటి కొత్తదాన్ని ప్రయత్నిం చమని సలహా ఇచ్చాడు, అది మిమ్మల్ని సంతోషపరుస్తుంది మరియు మీ మనస్సును మండించడానికి ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు చదవడానికి సమయాన్ని వెచ్చించండి.

CSE డీన్ Dr.Gవిష్ణుమూర్తి ప్రసంగిస్తూ విద్యార్థులు చురుగ్గా పాల్గొంటున్నందుకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి చొరవ తీసుకున్నందున పాల్గొన్న వారందరూ విజేతలని ఆయన అన్నారు.అలాంటి కార్యక్రమాలలో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. అనుభవపూర్వకమైన అభ్యాసాన్ని పొందేందుకు రాజశేఖర్ 2 రోజుల పాటు నిర్వహించిన దక్ష 3.0 ఈవెంట్ యొక్క నివేదికను చదివి, ప్రతి ఒక్కరినీ అభినందించారు. హను యెడ్లూరి మరియు మణికాంత్‌లను డా.జి.విష్ణుమూర్తి, డా.మహీపతి శ్రీనివాస్ మరియు దక్ష 3.0 కన్వీనర్ శ్రీ.పి.రాజశేఖర్ సత్కరించారు.వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు దక్ష కార్యక్రమం నిర్వహించే విభిన్న కార్యక్రమాల ద్వారా తమలోని ప్రతిభను వెలికితీసిందని అభిప్రాయపడ్డారు.దక్ష ద్వారా వారు విజ్ఞానాన్ని మరియు వినోదాన్ని పొందారు.విద్యార్థిని కన్వీనర్ పూజిత కృతజ్ఞతలు తెలిపారు. దక్ష 3.0 ఈవెంట్ దేశవ్యాప్తంగా 175 కళాశాలల నుండి 5000 పైగా ఈవెంట్‌లలో పాల్గొనడంతో విజయవంతంగా ముగిసింది.

# తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం

**టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి వి.గోవింద్ రాజ్ హర్షం**




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 25):తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్‌గా కె.శ్రీనివాస్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా సంయుక్త కార్యదర్శి వి.గోవింద్ రాజ్ హర్షం వ్యక్తం చేశారు. ఘట్ కేసర్ లో ఆయన మాట్లాడుతూ సుమారు 5 దశాబ్దాలుగా జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీలకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నా రని తెలిపారు. ఈ పదవి అనేది ఆయనకున్న సుదీర్ఘ అనుభవావానికి దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులతో పాటు పెండింగ్ లో ఇతర సమస్యలు పరిష్కారం అవుతాయని, గత పదేళ్లుగా అన్యాయానికి గురవుతున్న జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి హయాం లో తప్పకుండా న్యాయం జరుగుతుందని ఆయన ఆశా భావం వ్యక్తం చేశారు.

# మాడ్గుల మండలంలో కీలకశాఖలకు అధికారులు లేకపోతే ఎలా..!

- ఈనెల 13న తహసీల్దార్ నిరంజన్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో కొత్తవారు రాక ఇబ్బందులు
- ఎంపిడిఓ రాఘవులు బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన ఓ అధికారిణి విధుల్లో చేరినరోజే సెలవుపై వెళ్ళడంతో పేరుకుపోతున్న ప్రజాసమస్యలు
- మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక యేడాదిన్నర కాలంగా అవస్థలు పడుతున్న ప్రజలు
- జిల్లా అధికారులు తక్షణమే స్పందించి మాడ్గులలో కీలకశాఖలకు అధికారులను కేటాయించాలి : ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి కొత్త పాండుగౌడ్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుంటే రంగారెడ్డి జిల్లా ఉన్నతా ధికారుల పర్యవేక్షణ లేమితో మాడ్గుల మండల ప్రజలకు సేవలందించాల్సిన కీలక ప్రభుత్వ శాఖలకు అధికారులు లేకపోవడం విస్తుగొలుపుతున్నదని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. మాడ్గుల మండల తహసీల్దార్‌గా పనిచేసిన కె. నిరంజన్‌తో పాటు ఎంపిడిఓగా పనిచేసిన రాఘవులు ఇటీవలే బదిలీపై వెళ్ళగా తహసీల్దార్ స్థానంలో బాధ్యతలు చేపట్టాల్సిన నూతన తహసీల్దార్ 10రోజులు గడుస్తున్నా ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పాండుగౌడ్ ప్రశ్నించారు. అదే విధంగా ఎంపిడిఓ రాఘవులు స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మరో అధికారిణి విధుల్లో చేరినరోజే సెలవుపై వెళ్ళి నేటికి తిరిగి హాజరుకాకపోవడంపై ఉన్నతాధికారులకు కనీస సమాచారమైన ఉందా లేదా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మండలంలో కీలక ప్రభుత్వశాఖలకు అధికారులు లేకపోవడంతో రోజురోజుకు స్థానికంగా ప్రజాసమస్యలు పేరుకుపోతున్నాయని పాండుగౌడ్ వివరించారు. మండల కేంద్రంలో ప్రజలందరి ప్రయోజనాల నిమిత్తం ఏర్పాటుచేసిన ఆధార్ నమోదు కేంద్రం మూతబడి యేడాదిన్నర గడుస్తున్నా ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లయినా అనిపించడం లేదని ఆయన విమర్శించారు.అధికారుల ఉదాసీనత మూలంగా మాడ్గుల మండలంలోని మారుమూల గ్రామాలు, తాండాల ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆధార్‌కార్డులో స్వల్ప మార్పుల కొరకు అనేక అవస్థల మధ్య దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మాడ్గుల మండలంలో నూతన తహసీల్దార్, నూతన ఎంపిడిఓలు వెంటనే విధుల్లో చేరి ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలందరికి అవసరమైన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల కేంద్రంలో పునః ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని పాండుగౌడ్ డిమాండ్ చేశారు.

**ఘనంగా అంకుషాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ 2000-2001 బ్యాచ్**

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 25):మండలంలోని అంకుషాపూర్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అవుశాపూర్ పరిధిలోని శ్రీనిధి రిసార్ట్స్ లో పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని నిర్వహించుకొని తమ కుటుంబ వివరాలను ఒకరికొకరు పంచుకొని గత కాలపు బాల్య జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అలాగే ఆనాడు తమకు చదువులు చెప్పిన గురువులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు వి. సత్యనారాయణ, సుమీల, రామనందం, రాహుఫ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# గాయత్రి బ్యాంక్‌లో ప్రమాద బీమా సౌకర్యం

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): గాయత్రి బ్యాంక్ లో ప్రమాద బీమా సౌకర్యం ఉందని డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గాయత్రి బ్యాంక్ లో ఏం ఏం సి లో శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారుడైన నల్లగొండ ధనరాజు ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందుగల నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని భార్య కి ఒక లక్ష రూపాయల చెక్కును డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ శివచంద్ర బాబు సీనియర్ ఆఫీసర్ అల్లి రమేష్ జూనియర్ ఆఫీసర్ శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... కేవలం పట్టణ ప్రాంతాల ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంత వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతూ వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది బ్యాంకు అని అన్నారు. ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తూ వారికి అండగా ఉండడం పై హర్షం వ్యక్తం చేశారు. వినియోగదారులకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను పారదర్శకంగా సత్వరంగా అందించడమే బ్యాంకు లక్ష్యమని కొనియాడారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా వారి చోరవలో సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని విక్రమ్ రెడ్డి అన్నారు.తర్వాత బ్రాంచ్ మేనేజర్ శివ చంద్రబాబు మాట్లాడుతూ... వినియోగదారులకు మైక్రో ఏటీఎం సేవల ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందని 24 గంటలు ఏటీఎంలు అందుబాటులో ఉంచడం ద్వారా మీర్పేట్ పరిసర ప్రాంత ప్రజలకు నగదు అవసరాలు తీరుస్తున్నామని అన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా రూ.లు.4200 తో రుణాలు అందజేస్తున్నామని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. మిర్ పేట్ పరిసర గ్రామాలలో ఆరు బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని తద్వారా పెన్షన్లు ఇతర ఖాతాదారులు ఈ బ్యాంకు కరస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీల నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్సు బ్యాంకు అందే ఉచితంగా అందిస్తున్నామని వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధికై రుణాలు అందజేస్తున్నామని, వినియోగదారులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# రాందేవ్‌గూడలో పర్యటించిన హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ గురువారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్,ఏమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్‌తోకల్సి గోల్కొండలోని రాందేవ్‌గూడ బస్తీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీ రాందేవ్‌గూడలో రూ.53.50లక్షల వ్యయంతో ఏం.పి.లాడ్స్ నిధులతో కమ్యూనిటీహాల్,పన్నీపురాలో కమ్యూనిటీహాల్,గోల్కొండ జూనియర్ కాలేజీ,గోల్కొండలోని ఖాజీగల్లీలో కమ్యూనిటీహాల్ నిర్మాణం పనులకు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బల్దియా,జల మండలి అధికారులు, ట్రాన్స్‌కో అధికారులు, మజ్లీస్ పార్టీ కార్పొరేటర్లు, పార్టీ నేతలు,బస్తీవాసులు పాల్గొన్నారు.

# నాంపల్లి నియోజకవర్గంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రారంభించిన జీవన్‌సింగ్

అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃవికసిత్ భారత్ సంకల్ప యాత్రను గురువారం జీవన్ సింగ్ నాంపల్లి నియోజకవర్గంలోని మల్లేపల్లి ఆఫ్జల్‌సాగర్ బస్తీలో బి.జె.పి. నాంపల్లి నియోకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్‌తోకల్సి లాంఛనంగా ప్రారంభించి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున 256 మందికి జీరో బ్యాలన్స్ ఖాతాలను ప్రారంభించారు.

# నంది హిల్స్ రోడ్ నెంబర్ 21 లో రోడ్డుకు అడ్డంగా నిర్మిస్తున్న భవనం

**- ఏలాంటి అనుమతులు లేవు... అక్రమ కట్టడాన్ని ఆపాలి - ఎం ఎం సి టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారు**





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 25): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నంది హిల్స్ రోడ్ నెంబర్ 21 లో రోడ్డుకు అడ్డంగా ఒక భవనాన్ని నిర్మిస్తున్నారని దానికి ఎలాంటి అనుమతులు లేవని ప్రజాప్రయోజనం దృష్ట్యా ఈ అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలి అని అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ 21 లో రోడ్డు కు అడ్డంగా నిర్మాణం, ఈ అక్రమ కట్టడాన్ని ఎలాంటి అనుమతులు లేవని ఎన్నిసార్లు మునిసిపల్ కార్పొరేషన్ లో మొరపెట్టుకున్న ఆపే నాధుడే లేడని...? పలువురు ప్రజలు స్థానికులు దీనిని ఆపే ప్రయత్నం చేస్తున్నారు. నంది హిల్స్ కాలనీ ప్రశాంత్ హిల్స్ కాలనీ విజ్ఞానపురి కాలనీ టీచర్స్ కాలనీ శివ ఆయిల్ నాగార్జున హిల్స్ సెవెన్ హిల్స్ వెంకటేశ్వర కాలనీ అల్మాస్గూడ అందరూ మీర్పేట్ జేఏసీ కలిపి దీనిని అడ్డుకుందామని ప్రయత్నం చేస్తే మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నివేత్తినట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అల్మాస్గూడ లోని వివిధ కాలనీవాసులు ప్రతిరోజూ ప్రయాణించే బి.ఎన్.రెడ్డి నుండి మీర్పేట్ అల్మాస్గూడ రోడ్డు అందుగల పందెంకోడి షాపు పక్కనుండి సెట్ బ్యాక్ వదలకుండా అక్రమంగా నిర్మిస్తున్న భవనం గురించి ఇప్పుడు పట్టించుకోకుంటే భవిష్యత్తులో రోడ్డు ప్రమాదం వల్ల కాలనీవాసులు ప్రమాదానికి గురి అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అనుకుంటున్నారు. గతంలో న్యూ నంది హిల్స్ అసోసియేషన్ వాసులు మీర్పేట్ కార్పొరేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ వారు పట్టించుకోలేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం కోసం చుట్టుపక్కల గల కాలనీవాసులు ముఖ్యంగా నంది హిల్స్ టీచర్స్ కాలనీ మీర్ పేట్ వెంకటేశ్వర కాలనీ నాగార్జున హిల్స్ చైతన్య హిల్స్ కె ఆర్ ఆర్ హిల్స్ ప్రశాంతి హిల్స్ వారు స్పందించాలని నర్సిరెడ్డి పేర్కొన్నారు. అందరం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు పందేంకోడి షాప్ వద్ద సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నామని కాలనీవాసులు అధిక సంఖ్యలో ధర్నాల్లో పాల్గొనాలని నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

## భారత రాష్ట్ర సమితికి షాక్ మీద షాకులు

**భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి పదవికి బేరా బాలకిషన్ రాజీనామా**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 25): భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తున్నట్లు మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి బేరా బాలకిషన్ తన పదవికి రాజీనామా చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యా శాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డికి బేరా బాలకిషన్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామాను పంపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సరూర్నగర్ లో నియోజకవర్గ పరిధిలోని 1,40,000 మంది ఓటర్లను నిర్లక్ష్యం చేస్తున్నందుకు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలు అందజేయన్నందుకు భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తున్నట్లు బేరా బాల కిషన్ తెలిపారు.

## గూడూరు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25): మండల పరిధిలోని గూడూరు గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మండల్ కో -ఆర్డినేటర్ మహ్మద్. ఆఫ్జల్ బేగ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా ఐనవోలు శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గోల్కొండ సాయిలు, జనరల్ సెక్రటరీ నర్ల రాఘవేందర్, యూత్ అధ్యక్షులుగా పోల్దాస్ అరవింద్, యూత్ ఉపాధ్యక్ష్యులు చిలుకల శ్రీరాములు, యూత్ జనరల్ సెక్రటరీ .రాము, కమిటీ సభ్యులు గా నర్సింహా, కుమార్,సురేందర్ లింగయ్య, కిషన్,అజ్జు,దేవేందర్,శేఖర్, రాంబాబు,నర్సింహా,శ్రీకాంత్, బాలు యోహాను, శ్రీను శ్రీశైలం, సుధాకర్, మహేందర్,ప్రవీణ్,శ్రీను,రఫీక్,విజయ్ ,బాలకృష్ణ తదితరులును ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడమే లక్ష్యం గా పని చేస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బుక్క పాండు రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి బస్తీలో స్ట్రీట్ లైట్లు వేయించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం కుమార్ యాదవ్, పాశం ప్రేమ్ యాదవ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 4 వ వార్డులో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వాటిని పరిష్కరించడం జరుగుతుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాశం కుమార్ యాదవ్, పాశం ప్రేమ్ యాదవ్‌లు అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ గ్రామం 4 వ వార్డు కుమ్మరి బస్తీలో స్ట్రీట్ లైట్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేయడంతో స్ట్రీట్ లైట్లను వారు సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు తలెత్తుతున్న సమస్యలను దశలవారిగా పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా వాటిని పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొని సంతోషంవ్యక్తం చేశారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్లు సేవలు ప్రశంసనీయం

**కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25 ) లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఏలే మనోజ్ జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు ఏలే నిరంజన్ వేదశ్రీ దంపతులు సమకూర్చిన బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదాన శిబిరాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా చైర్మన్ జూలూరి రమేష్, ఫాస్ట్ రీజియన్ చైర్మన్ ఎం చంద్రశేఖర్, సి ఐ విజయ్, ఎస్సై బలరాం నాయక్, లయన్స్ క్లబ్ సభ్యులు కర్నాటి కొండల్ రెడ్డి ఎంగలి బాలకృాఎష్ణ, పాండు రెడ్డి, రామ్మోహన్, క్లబ్ పి ఆర్ ఓ పాషా, తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బిచ్య నాయక్, యాట నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

## వేల రూపాయలను దండుకుంటున్న కోయ దొరలను నార్సింగి పోలీసులకు అప్పగించిన స్థానికులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ కాలనీలో కోయదొరలమని చెప్పి ఇంట్లో మహిళలకు మీరు బాగుపడాలంటే యంత్రాలను పెట్టుకోవాలని చెప్పి వేల రూపాయలను దండుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు వారిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

# తిరుమల నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 25) :తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు ఇంజాపూర్ గ్రామంలో గల తిరుమల నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కాలనీ అధ్యక్షులుగా పబ్బు శ్రీనివాస గౌడ్, కార్యదర్శిగా సుంకరి భాస్కర్ గౌడ్, కోశాధికారిగా జగదీశ్ గౌడ్, ఉపాధ్యక్షులుగా సేవ్య నాయక్, పాండురంగ రెడ్డి, సంస్కృాఎతిక కార్యదర్శిగా ఈశ్వర్, సహాయ కార్యదర్శిలుగా భిక్షం చారి, హుస్సేన్, గౌరవ అధ్యక్షులుగా నరేందర్ రెడ్డి, అంజి రెడ్డి, ముఖ్య సలహాదారులుగా నరసింహ గౌడ్, రాంరెడ్డి, సలహాదారులుగా సుధాకర్ చారి, నాగరాజు నాయక్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి పాటు పడతామని అన్నారు.

## సంచార జాతులుగా,నిరాశ్రయులుగా ఉన్న ప్రజలను ప్రత్యేకంగా గుర్తించి కుల సర్వేలో వివరాలు నమోదు చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన మేథో మధన సభ -సామాజిక, ఆర్థిక కుల సర్వే తీర్మానం పై రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపిన మేధావుల సభ -ఆధునిక, సాంకేతిక టూల్స్ తో డిజిటలైజేషన్ పద్ధతిని అవలంబించాలి -మొబైల్ ఆప్ ను రూపొందించి, టాబ్స్ సహకారం తో వివరాలను సేకరించాలి -ఎప్పటి వివరాలు అప్పుడే ప్రధాన సర్వర్ లో నిక్షిప్తం చేయాలి. గోప్యత తో భద్రపరచాలి -వారంలోపు ప్రభుత్వ కుల సర్వేపై రాష్ట్ర ప్రభుత్వానికి నిపుణుల నివేదిక అందచేయనున్నట్లు ప్రకటించిన మేధావుల సభ -త్వరలో బిసి సంఘాల, కుల ప్రతినిధుల సమావేశాల నిర్వహణకు నిర్ణయం**



సోమాజిగూడ/మేజర్ న్యూస్:వలసలతో, స్థిర నివాసం లేకుండా ఉపాధి అవకాశాలు ఉన్నచోట, జీవనాధారం లభిస్తున్న ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలను ప్రత్యేకంగా గుర్తించాలి , సామాజిక, ఆర్థిక, కుల సర్వే (కుల గణన) లో వారి వివరాలను నమోదు చేయాలని బహుజన మేధావుల సభ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏకగ్రీవ తీర్మానం తో కోరింది.ఆదివారం నాడు భారతీయ ఓబీసీ సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ కాన్ఫరెన్స్ హాల్ లో సామాజిక,ఆర్థిక, కుల సర్వే పై మేధో మధనం పేరిట చర్చా వేదికను నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగింది.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఈ సర్వేలో పాటించాల్సిన విధి విధానాలు, కార్యాచరణ పై మేధావుల సభలో సుదీర్ఘ సమాలోచనలు చేశారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, ప్రధాన వక్తగా మాజీ చైర్మన్ బి.ఎస్. రాములు పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన నిపుణులు, సామాజికవేత్తలు తమ అభిప్రాయాలను సమగ్రంగా వెలిబుచ్చారు. కార్యక్రమ సమన్వయకర్తగా భారతీయ ఓబీసీ సమాఖ్య అధ్యక్షుడు కె.కోటేశ్వరరావు వ్యవహరించారు.

సంచార,అర్ధ సంచార ,విముక్త జాతులు,కులాలు నిరాశ్రయులుగా ఉన్నవారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది అందుకోలేక పోతున్న ప్రజలు, ఆధునిక అభివృద్ధి కి దూరంగా, ఇప్పటికీ లెక్కకు మించే పేదలు ఉన్నారు. వివక్షత, ఉదాసీన వైఖరి, అణిచివేతకు గురవుతున్న ప్రజలు ఉండడం సమాజానికి హితం కాదు. ఇలాంటి నిర్లక్ష్య వర్గాలను సమాజ ప్రగతి లో భాగస్వామ్యులను చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తి అని, మేథో మధనం లో సోదాహరణంగా సుదీర్ఘ చర్చ జరిగింది. ఆధార్ కార్డులకు కూడా కనీస అర్హత లేనివారు,ఓటర్ల జాబితా లో కూడా నమోదుకు నోచుకోనివారు, బ్రతుకుతెరువు నిమిత్తం వలసలతో వీలైన ప్రదేశాలలో తాత్కాలిక పాకలు, గుడిసెలు, డేరాల క్రింద ఎలాంటి వసతులు లేకుండా నివసిస్తున్నవారు ఉన్నారు. వీధులలో, గుడుల ముందు భిక్షాటన తో బ్రతుకుతున్నవారు...ఇలాంటి వారి వివరాలను ప్రత్యేకంగా సేకరించి,కుల సర్వే లో నమోదు చేయాలని మేధావులసభ కోరింది. అలాంటప్పుడే కులసర్వే తో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని మేధోమధన సభ అభిప్రాయ పడింది . ఆ దిశగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం మాట్లాడుతూ... ఇప్పటికే ఇలాంటి సర్వేల నిర్వహించిన, నిర్వహిస్తున్న... జనాభా గణన కమిషనర్ , 2011 కుల గణన, కర్ణాటక హెచ్ కాంతరాజా బిసి కమిషన్, హావనూర్, ఓ.చిన్నపరెడ్డి కమిషన్ లు, తమిళనాడుకు చెందిన సత్తనాథన్, అంబాశంకర్, జస్టిస్ జనార్ధనం కమిషన్ లు, నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ, బీహార్, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్ గఢ్ రాష్ట్రాలు కులసర్వే, కులగణనల నిమిత్తం అవలంభించిన పద్ధతులను సమగ్రంగా అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్మాణాత్మకమైన సూచనలతో నివేదిక సమర్పించనున్నట్లు కృష్ణ మోహన్ వివరించారు.ఇప్పటికే తమ కమిషన్ తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పర్యటనలలో భాగంగా సేకరించిన అంశాలను క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిపారు. గౌరవ సుప్రీమ్ కోర్టు , వివిధ రాష్ట్రాల హై కోర్ట్ లు ఇచ్చిన తీర్పులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. కుల సర్వే అంశం లో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి విధి విధానాలను రూప కల్పన చేస్తున్నదో, ఇంకా స్పష్టత రావాల్సి ఉందని అన్నారు.ఇలాంటి సమావేశాలు ముందస్తుగా నిర్వహించడం వలన మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఏ బాధ్యతను అప్పగించినా అంకిత భావం తో పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు డాక్టర్ వకుళాభరణం వెల్లడించారు.

సామాజిక వేత్త బిఎస్ రాములు మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టబోయే కుల సర్వేలో వివరాలు నమోదు చేసుకోవడం ,ప్రధాన కర్తవ్యంగా ప్రజలు సిద్ధం కావాలని కోరారు. బిసి సంఘాలు,కుల సంఘాల ప్రతినిధులు ప్రజలను సర్వే జరిగే సందర్భంలో అప్రమత్తం చేయాలని సూచించారు. ఇందుకు అనుగుణంగా సర్వే వల్ల జరిగే లాభాలు, ఉపయోగాలను అన్ని వర్గాల ప్రజలకు వివరించడానికి ఎక్కడికక్కడ గ్రామ గ్రామాన చైతన్య సభలను నిర్వహించాలని సూచించారు.

ఈ సభలో పలువురు మాట్లాడుతూ ....సర్వేలో వివరాలు సేకరిస్తున్నప్పుడు ఎలాంటి నిర్లక్ష్య ధోరణికి తావు లేకుండా అధికారులు వ్యవహరించేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పలు రాష్ట్రాలలో కుల సర్వేలు జరుగుతున్నప్పుడు వివరాల సేకరణ లో తప్పులు దొర్లినట్లు విమర్శలు ఎదుర్కొన్న సందర్భాలను గమనంలో ఉంచుకోవాలని వారు సూచించారు. 2011లో యు పి ఏ (కాంగ్రెస్)ప్రభుత్వం కులగణన చేపట్టింది. 5,000 కోట్లు ఖర్చు పెట్టింది. ఆ గణన 2014 సంవత్సరం లో పూర్తయ్యింది. 2014 లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రభుత్వం 2011 కులగణన వివరాలను బయట పెట్టలేం అని చెప్పింది. తప్పులు దొర్లాయి అని తప్పించుకుంది. తిరిగి కులగణన చేయబోమని ప్రకటించింది.అందుచేతనే రాష్ట్రాలు కుల సర్వేల పేరిట ఇంటింటి సర్వేలు చేపట్టాల్సి వస్తుంది. ఈ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో సర్వే పూర్తి చేస్తే రాష్ట్రంలోని ప్రజలకు ,పేదవర్గాలకు మేలు జరుగుతుందని వక్తలు పేర్కొన్నారు.కుల సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి ముందుకు రావడం పట్ల వక్తలు హర్షం వ్యక్తం చేసారు. ఇదొక చారిత్రాత్మక ప్రక్రియగా నిలుస్తుందన్నారు.

# ధన్యవాదాలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాంనగర్ డివిజన్ లోని హరి నగర్, మదీనా మజీద్ షబ్బీ భరత్ జగనేకి రాత్ సందర్భంగా వచ్చే భక్తుల కోసం వాటర్ ట్యాంకర్ పంపడం జరిగింది ఈ సందర్భంగా మజీద్ పెద్దలు కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ముఠా గోపాల్ కి మరియు యువ నాయకుడు ముఠా జై సింహ కి కేశవపురం అరుణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి : కొలన్ హన్మంత్ రెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బౌరంపేట్ లో కొలన్ హన్మంత్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో పేదలకు సర్వే నెంబర్ 578, 580లో స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ స్థలంలో గల లక్ష్మీనగర్-2, అంబెడ్కర్-2 వాసులకు భూమి పట్టాలు, ఎలక్ట్రికల్ స్తంబాలు, బోర్ ఉన్నా వారు కట్టుకున్న ఇళ్లను గత ప్రభుత్వంలో కూల్చివేసినారని వారు సిపిఐ నాయకులు ఏసురత్నం ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వారి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే హన్మంత్ రెడ్డి స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.యాదయ్య, కె.మల్లేశం, భిక్షపతి, నదీమ్ పాషా, శ్రీను, భాస్కర్, సత్యనారాయణ, బాగారెడ్డి, అచ్చిరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో మంచి సమాజ నిర్మాణం కోసం ముందుకు సాగుదాం

### సంత్ శ్రీ సేవాలాల్ జయతి ఉత్సవంలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలో ఆదివారం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని కాలనీలలో బంజారాలు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సాహెబ్నగర్ లోని ఆంజనేయ స్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై బంజరాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు డివిజన్ పరిధిలో ఘనంగా జరిగాయన్నారు. సేవాలాల్ మహారాజ్ అహింసా సిద్దాంతానికి పునాది వేసి ఆచరించి చూపాడని తెలిపారు. బంజారాలు ఆనాడు రాజుల కాలం నుండి బ్రిటీష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తు సంచార జీవనం సాగిస్తు ఉండే వారన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనల వల్ల బంజారా జాతి పురోభివృద్ధి సాధించిందని, శాంతి సమాజ నిర్మాణం కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. మహారాజ్ సూచించిన విధంగా ప్రతి ఒక్కరు విద్యనభ్యసించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బంజారా దళ్ అధ్యక్షులు భరత్ లాల్ నాయక్, రాంబాబు నాయక్, రవికుమార్ నాయక్, చందు నాయక్, సుమానినాయక్, గణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెళ్ళి మల్లన్న దేవాలయాన్ని సందర్శించిన తెలంగాణ బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్రావు ఆదివారం కొమురవెళ్ళి మల్లన్నస్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేనా ప్రతినిధులు సూర్య శుక్లా, సునీల్ అగర్వాల్,వై.శ్రీనివాస్,నరేష్, విజయ్,రాజారామ్,నీలేష్,సిద్దు తదితరులు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# నేడు బీఆర్ఎస్ సమావేశం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీ ఆర్ ఎస్నాయకులుకార్యకర్తలుబూత్ కమిటీ సభ్యులు అనుబంధ సంస్థ కమిటీ సభ్యులు సీనియర్ నాయకుల సమావేశం నేడు. 26 న ఉదయం 11:00 గం ముషీరాబాద్ నియోజకవర్గం రామ్ నగర్ డివిజన్ లోని హిమాయత్ నగర్ మండల్ రెవెన్యూ కార్యాలయంలో మూడు డివిజన్లు రాంనగర్ కవాడిగూడ గాంధీనగర్ డివిజన్లకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వ హిస్తున్నారు.ముఖ్య అతిథి గాముషీరాబాద్ శాసనసభ్యులు ముఠా గోపాల్ మాజీ కార్పొరేటర్శ్రీమతి ముఠా పద్మ నరేష్ భారత రాష్ట్ర సమితి రాష్ట్ర యువ నాయకులుముఠా జై సింహ హాజరవుతారు.ఈమేరకుడివిజన్ అధ్యక్షుడుముడారవు రాకేష్ కుమార్. ముఠా నరేష్సీనియర్ నాయకులు. ప్రధాన కార్యదర్శి పోతుల శ్రీకాంత్ లు ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో చర్లపల్లి రైల్వే బ్రిడ్జీ ప్రారంభం

కాప్రా, మేజర్ న్యూస్.. అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా పెద్ద చర్లపల్లి నుంచి చెంగిచర్ల వైపు వెళ్లే రాహదారిపై రైల్వే బ్రిడ్జీ నిర్మాణం చేపట్టారు. రైల్వే ఒవర్ బ్రిడ్జీని దేశప్రదానమంత్రి నరేంద్రమోడి, రైల్వేశాఖ మంత్రి అధికారులతో కలసి విడియో మద్యంతో సోమవారం ఉదయం ప్రారంభిచనున్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మేల్యే బండారి లక్ష్మారెడ్డి రైల్వే అధికారులతో కలసి పాల్గొంటారు.

# నేటి నుండి చీర్యాల్ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవాలు

**శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ చీర్యాల గంగా బ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు**



కీసర, మేజర్ న్యూస్: నేడు సోమవారం నుండి మార్చి ఒకటవ తేదీ శుక్రవారం వరకు శ్రీ చీర్యాల లక్ష్మి నృసింహ స్వామి దేవస్థానంలో శ్రీ చీర్యాల గంగా బ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడనని ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... శ్రీశ్రీశ్రీ చీర్యాల గంగా భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి గణపతి, నవగ్రహ, శిఖర పాంచహ్నిక విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవముస్వస్తి శ్రీ చాంద్రమానేన శ్రీ శోభకృత్ ఫాల్గుణ షష్ఠి మార్చి ఒకటవ తేదీ శుక్రవారం నాడు స్వాతి నక్షత్రయుక్త మేషలగ్న పుష్కరాంశ సుముహూర్తమున విగ్రహ ప్రతిష్ఠఆగమ ప్రతిష్ఠాపనాచార్యులుబ్రహ్మశ్రీ ఈదులవాడ వినయ్ శర్మ బ్రహ్మత్వంలో చండీ ఉపాసకులుభోగి సాయిశర్మ ఆచార్యత్వమున మహావైభవముగా ఇట్టి పవిత్ర వైదిక కార్యక్రమములు నిర్వహింపబడునని తెలిపారు. భక్తవర్యులెల్లరు ఇట్టి విగ్రహ ప్రతిష్ట కైంకర్యములో బంధుమిత్రులతో పాల్గొని తమ సహాయ సహకారములు అందించి, స్వామి వారి తీర్థప్రసాదములు స్వీకరించి, స్వామివారిని సేవించి తరించగలరని కోరారు.

పూజా కార్యక్రమ వివరాలు

26-02-2024 సోమవారం, ఉదయం మంగళవాయిద్యం, గణపతిపూజ, గోపూజ, పుణ్యాహవాచనం పంచగవ్యం, యంత్రమార్జనలు, యాగశాల ప్రవేశం, త్రిశూలపూజ, తీర్థప్రసాదాలుసోమవారముజిసాయంకాలం మృత్సంగ్రహణ, అంకురార్పణ, అగ్నిమథనం, అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణ, నీరాజన మంత్రపుష్పాలు..

27 వ తేదీ మంగళవారం, ఉదయం గవ్యాంత పూజలు, వాస్తుపూజ, మంగళవారము పర్యగ్నికరణం, జలాధివాసం, ప్రధాన దేవతా హెూమాలు, నీరాజన తీర్థప్రసాదాలుసాయంకాలం మండపార్చన, అవాహిత దేవతా హెూమాలు, వాస్తుహెూమం, రుద్రార్చన, నీరాజన మంత్రపుష్పాలు, తీర్థప్రసాదాలు

28 వ తేదీ బుధవారం ఉదయం గవ్యాంత పూజలు, చండీ పారాయణం, చండీ హెూమం, విశేష రుద్ర హెూమం, అవాహిత దేవతా మూల మంత్ర హెూమాలు, ధాన్యదివాసం,సాయంకాలం ఉదక శాంతి, దిశహెూమాలు, శాంతి హెూమాలు, జప తర్పణాలు, తీర్థప్రసాదాలు

29 వ తేదీ గురువారం.. ఉదయం గవ్యాంతపూజలు, ఏకాదశ రుద్రాభిషేకం, గ్రామప్రదక్షిణ, వాస్తు బలి, నవగ్రహ హెూమాలు, మూలమంత్ర హెూమాలు, తీర్థప్రసాదాలు

సాయంకాలం శాలార్చన, మండపదేవత అర్చన, జపహెూమాలు, శాలాంగ దేవత హెూమాలు, పంచశయాదివాసం, చతుర్వేద పారాయణం, మంత్రపుష్పం, తీర్థప్రదాలు

మార్చి ఒకటవ తేదీ శుక్రవారం, ఉదయం గవ్యాంతపూజలు, గర్తన్యాసం, యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన, మహాపూర్ణాహుతి, కుంభాభిషేకం, త్రిశూల స్నానం, పార్వతీ పరమేశ్వర శాంతి కల్యాణం, ఆశీర్వచనం, పండిత సన్మానం, తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించబడునని తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజహిద్ పూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, గ్రామ అధ్యక్షులు శర్ఫుద్దీన్, సోషల్ మీడియా ఇన్చార్జి బీమ్ భాస్కర్, స్థానిక నాయకులు బోయిన్ కృష్ణయ్య, ఉప్పు సోమలింగం, గుండ బాలకృష్ణయ్య, వేముల రాములు, కాకి నందు, కిన్నేరి కిష్టయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ డప్పు అనంతయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెరుగుతుంది

**● రాకంచెర్ల పెంటన్న యువసేన ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ● డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య**



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని డిసిసి ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ పెంటయ్య పేర్కొన్నారు గ్రామీణ ప్రాంత యువకుల్లో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గ్రామాలలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలో రాకంచెర్ల పెంటన్న ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించారు. వాలీబాల్ మొదటి బహుమతి గెలుపొందిన వారికి రూ. 20000, రెండవ బహుమతి గెలుపొందిన వారికి రూ. 10000 బహుమతితో పాటు సీల్డ్ కవర్ అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువకులు ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో అసక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రవి, నాయకులు విట్టలయ్య, అమర్నాథ్, ఓం ప్రకాష్, శేఖర్, అంబటి రాజు, సురేందర్, శ్రీనివాస్ వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మెన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం పట్ల హర్షం



తీయుడబ్ల్యూజె అధ్యక్షుడు బాల రాజు



వెంకట్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 25): తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మెన్ గా కే. శ్రీనివాస్ రెడ్డి ని రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల టీయూడబ్లూజే మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీద బాలరాజు, రాష్ట్ర నాయకుడు, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు మోతె వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

సుమారు 5 దశాబ్ధాలుగా జర్నలిస్టు వృత్తిలో నీతి నిజాయితీలకు కట్టుబడి జర్నలిస్టుల సంక్షేమం కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్నా రని తెలిపారు. ఈ పదవి అనేది ఆయనకున్న సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవంగా భావించాలని అన్నారు. గత పదేళ్లుగా అన్యా యానికి గురవుతున్న జర్నలిస్టులకు శ్రీనివాస్ రెడ్డి హయాంలో తప్పకుండా న్యా యం జరుగుతుందని గడ్డమీది బాలరాజు,మోతె వెంకట్ రెడ్డిలు ఆశా భావం వ్యక్తం చేశారు.

## తాండూరులో జరిగిన వివిధ శుభ కార్యాల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

**● ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరించిన శ్రీనివాస్ రెడ్డి**



శుభ కార్యాల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 25): తాండూరు పట్టణంతో పాటు ఈ సెగ్మెంట్ ప్రాంతంలో జరిగిన వివిధ శుభ కార్యక్రమాలలో ఆదివారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడు మరియు రాడికల్ బయే ఆర్గానిక్ లిమిటెడ్ ప్యాక్టరి యజమాని ఇన శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు పలువురు ప్రజాప్రతినిధులు పార్టీ సీనియర్ నేత లతో కలిసి అయన శుభ కార్యక్రమాలతో పాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పిలిచిన ప్రతి ఒక్కరిదగ్గరకు వెళ్లడంతో పాటు వివిధ సేవ కార్యక్రమాలు ఏదైనా ఆపదలో ఉన్నవారిదగ్గరకు వెళ్లి అదు కోవడం ఓదార్చడంలో శ్రీనివాస్ రెడ్డి ముందుగా ఉంటారు వివిధ శుభ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు తమ తమ శుభ కార్యక్రమాలకు రావడంతో నిర్వా కులు కుడా ఎంతో సంతోషం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా కొర్రెముల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణ దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 25) : మండలంలోని కొర్రెముల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2007-2008 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళణ కార్యక్రమం స్థానిక శోభా గెస్ట్ హౌస్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఒకరికోకరు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి వారు ప్రస్తుతం చేస్తున్న విధులపై చర్చించుకున్నారు. చదువు చేప్పిన ఉపాధ్యయులకు పాధాబివందనాలు చేశారు. వారు చిన్నప్పుడు చేసుకున్న చిలిపి పనులను గుర్తు చేసుకోని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రహ్లాద్, శివన్న, నర్సింహులు, నాటి విద్యార్థులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివి



ప్రజలను ఆసుపత్రికి పంపిస్తున్న మాజీ సర్పంచ్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):

ప్రజా ఆరోగ్యానికి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేస్తున్న సేవలు ఎనలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. ఆదివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ వైద్యులు ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షించి అవసరమైన వారిని రామ్మోహన్ రెడ్డి ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ భీమ్ భాస్కర్, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోమలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 25): దోమ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు అదే పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా పూర్వపు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.